## ఎస్సీ, ఎస్టీలకు భూమి పంపిణీ చేసిన

# యోధురాలు ఇందిరాగాంధీ

- భారతదేశ మొట్టమొదటి ఏకైక మహిళ ప్రధానమంత్రి
- ఎత్తులకు పై ఎత్తులు వేయగల నేర్పరి ఇందిరాగాంధీ
- టీపీసీసీ సభ్యులు ఎడవల్లి కృష్ణ
- ఘనంగా ఇందిరాగాంధీ 105వ జయంతి వేడుకలు



**శామ్, నవంబర్19(కెరటం ప్రతినిధి)**

ఎస్సి, ఎస్టీలకు భూమి పంపిణీ చేసిన యోధురాలు ఇందిరాగాంధీ అని, భారతదేశ మొట్టమొదటి ఏకైక మహిళ ప్రధానమంత్రిగా, ఎత్తులకు పై ఎత్తులు వేయగల నేర్పరిగా ఇందిరాగాంధీకి ప్రత్యేక స్థానం ఉందని టీపీసీసీ సభ్యులు ఎడవల్లి కృష్ణ తెలిపారు. కొత్తగూడెం నియోజకవర్గం సూపర్ బజార్ సెంటర్ నందు భారతదేశపు మొట్టమొదటి ఏకైక మహిళ తొలి ప్రధానమంత్రి ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా టీపీసీసీ సభ్యులు ఎడవల్లి కృష్ణ ఆధ్వర్యంలో ఇందిరమ్మ విగ్రహంకి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. భారీ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మధ్య ఎడవల్లి మాట్లాడుతూ 1966 నుండి 1977 వరకు వరుసగా 3 పర్యాయాలు చేశారని, 1980లో నాల్గో పర్యాయం ప్రధానమంత్రిగా పనిచేశారని గుర్తు చేశారు. జవహర్ లాల్ నెహ్రూ మొదటి సారి ప్రధాన మంత్రిగా ఉన్నప్పుడు ప్రధాన మంత్రికి కార్యదర్శిగా జీతం లేకుండా పనిచేసిందని, 1964 సంవత్సరంలో తండ్రి మరణం తర్వాత రాజ్యసభకు ఎన్నికయ్యారన్నారు. లాల్ బహదూర్ శాస్త్రి మంత్రి మండలిలో ప్రసారశాఖ మంత్రిగా పనిచేశారని గుర్తు చేశారు. ఎలాగైనా ఇందిరాగాంధీని పదవీచ్యుతురాలిని చెయ్యాలని ఎత్తులు వేసి నేతలు ఇందిరా హటావో అనే నినాదంతో ప్రచారం మొదలు పెట్టారని, ఎత్తులకు పై ఎత్తులు వేయగల నేర్పరి ఇందిరా "గరీబ్ హటావో"(పేదరికాన్ని పారద్రోలండీ) అనే నినాదంతో తన ప్రచారాన్ని నిర్వహించారని, నలభై మూడు రోజుల పాటు దేశమంతా పర్యటించి ముప్పై ఆరు వేల మైళ్ళ పర్యటనలో మూడు వందల సభలు నిర్వహించి, కొన్ని లక్షల మంది ప్రజలను కలుసుకున్నదని, ఆమెను చూసిన ప్రజల కళ్ళు ఆనందంతో మెరిశాయని, వారందరి దృష్టిలో ఆమె వారి కోసం పోరాడే గొప్ప యోధురాలుగా భావించారని తెలిపారు. ప్రజలే ఆమె బలం అని, ఇందిరాగాంధీ ప్రధానమంత్రి అయ్యే నాటికి కాంగ్రెస్ పార్టీ రాజకీయాలు ఏమంత సజావుగా లేవని, అంతర్గత కుమ్ములాటలు అప్పుడే ప్రారంభమయ్యాయయని, పార్టీలో మొరార్జీ దేశాయ్ లాంటి అసమ్మతి వాదులుగా తమ గళాన్ని వినిపించారని, ఆమె ధైర్యం సమయస్ఫూర్తి చర్యలు గైకొనే రీతి, ఆమెను ఎన్నో సంవత్సరాలు ప్రధాని పదవిలో ఉండేటట్లు చేసాయని, ఆమె ప్రధాని పదవి చేపట్టే వరకు ఆమె తన చర్యలను తన ఆలోచనలను బహిరంగపరు చలేదన్నారు. స్త్రీ శక్తిని తక్కువగా అంచనా వేసి ఆ రోజుల్లో ఒక మహిళ ప్రధానమంత్రిగా అంత పెద్ద దేశాన్ని అంతమంది ప్రజలను తనకున్న తక్కువ అనుభవంతో ఎలా పరిపాలిస్తుందో ప్రపంచం మొత్తం గమనిస్తుంది వారందరి ఆలోచనలు తలక్రిందులు చేస్తూ ఆమె కొద్దీ కాలంలో తన సమర్థతను నిరూపించుకున్న గొప్ప యోధురాలు, భారతదేశంలో పంచవర్ష ప్రణాళికలతో దేశాన్ని అభివృద్ధి చేయాలని తమ తండ్రి ఆకాంక్ష మేరకు పేదరిక నిర్మూలన కోసం 20 సూత్రాల పథకాన్ని ప్రవేశపెట్టి దేశ ఆర్థిక పరిస్థితిని చక్కపెట్టారని, ప్రధానిగా బ్యాంకులు జాతీయం చేయడం, ఎస్సి,ఎస్టీలకు భూమి పంపిణీ వంటి అనేక పథకాలు ప్రజలకు ఎప్పటికి గుర్తుండిపోతాయని టీపీసీసీ సభ్యులు ఎడవల్లి కృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాయల శాంతయ్య, కొత్తగూడెం పట్టణ అధ్యక్షులు బొమ్మిడి మల్లికార్జున్, లక్మిదేవిపల్లి మండల అధ్యక్షులు సకినాల వెంకటేశ్వరావు, చుంచుపల్లి మండల అధ్యక్షులు అంథొటి పాల్, ఐఎన్టీయూసీ నాయకులు త్యాగరాజన్, ఆల్బర్ట్, కాలం నాగభూషణం, లక్మిదేవిపల్లి మండల ఎస్సి సెల్ అధ్యక్షులు కొప్పుల రమేష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సుబ్బారెడ్డి, కొలిపాక సత్యనారాయణ, జక్కుల శ్రీనివాస్, వాలి, చంద్రకళ, చారి, నాగేశ్వరరావు, ఫక్రుద్దీన్, భూక్య శ్రీనివాస్, ఫైజుద్దీన్, రామూర్తి, రేవు దామోదర్, సద్దాం హుస్సేన్, పవన్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.





### పాల్వంచలో...

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ పట్టణంలోని ఇందిరాగాంధీ విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ పాల్వంచ టౌన్ అధ్యక్షులు నూకల రంగారావు ఆధ్వర్యంలో జయంతి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహిం చారు. ఈ వేడుకులకు ముఖ్య అతిథిగా టీపీసీసీ సభ్యులు ఎడవల్లి కృష్ణ హాజరై పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలను ఉద్దేశించి ఇందిరాగాంధీ గొప్పతనాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ పట్టణ, మండల కాంగ్రెస్ నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.



## జిపి వర్కర్స్ యూనియన్ రాష్ట్ర మహాసభకు తరలిరావాలి

**మహాసభ ఆహ్వాన సంఘం అధ్యక్షులు వాసిరెడ్డి మురళి**

**శామ్, నవంబర్19(కెరటం ప్రతినిధి)**

ఏఐటీయూసీ అనుబంధ తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ద్వితీయ మహాసభ ఆదివారం కొత్తగూడెంలో జరుగుతుందని, ఈ మహాసభకు గ్రామపంచాయతీ కార్మికులు, ఉద్యోగులు తరలిరావాలని మహాసభ ఆహ్వాన సంఘం అధ్యక్షులు వాసిరెడ్డి మురళి కోరారు. చుంచుపల్లి మండలం, విద్యానగర్ కాలనీ శ్రీరామ్ ఫంక్షన్ హాలులో శనివారం జరిగిన ఆహ్వాన సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు. 20 తేదీన కొతాగూడెం లోని ఏఐటీయూసీ జిల్లా కార్యాలయం శేషగిరిభవన్లో మహా సభ జరుగుతుందని, ఈ మహాసభకు రాష్ట్ర నలుమూలల నుండి గ్రామపంచాయతీ కార్మికులు, ఉద్యోగులు 400 మంది, జిల్లా నుంచి 70మంది ప్రతినిధులుగా హాజరవు తున్నారని తెలిపారు. మహాసభల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని, మహాసభలకు ఏఐటీయూసీ, సీపీఐ రాష్ట్ర నాయకత్వం హాజరౌవుతున్నట్లు తెలిపారు. కార్మికుల క్రమబ ద్ధీకరణ, కనీస వేతనాలు, పని భద్రత, చట్టబద్ధ హక్కుల అమలు వంటి ప్రధాన అంశాలపై మహాసభలో చర్చించి తీర్మానం చేయడం ద్వారా భవిష్యత్తు ఉద్యమాలకు శ్రీకారం చుడతామని తెలిపారు. సమావేశంలో ఎఐటియుసి, సీపీఐ జిల్లా నాయకులు గుత్తుల సత్యనారా యణ నరాటి మరాటి ప్రసాద్, వై.శ్రీనివాసరెడ్డి, కంచర్ల జమలయ్య, జి.వీరస్వామి, గేద్దాడు నగేష్, బాణోత్ గోవిందు, శ్రీలక్ష్మి పాల్గొన్నారు.


## వనమా రాఘువకు పుట్టిన రోజు

# శుభాకాంక్షలు తెలిపిన లావుడ్యా పూర్ణ

**శామ్, నవంబర్19(కెరటం ప్రతినిధి)**

కొత్తగూడెం నియోజకవర్గ శాసనసభ్యులు, మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు తనయుడు వనమా రాఘవేంద్రరావు జన్మదిన వేడుకలు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవిపల్లి రామచంద్ర డిగ్రీ కాలేజ్ ఎదురుగా ఉన్న మామిడి తోటలో శనివారం వైభవంగా జరిగాయి. వనమా రాఘవన్న పుట్టినరోజు సందర్భంగా టిఆర్ఎస్



పార్టీ లక్ష్మీదేవి పల్లి మండలం జనరల్ సెక్రెటరీ లావుడియా పూర్ణ కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ప్రత్యేకంగా కలపతో తయారు చేయించిన సీల్డ్‌ను బహుకరించారు. ఈ సందర్భంగా ఆపాయ్యంగా ఆలింగనం చేసుకుని మాట ముచ్చట్లతో తన అభిమానాన్ని చాటుకున్నారు.